# ECHO OF HIS CALL
# ప్రతిధ్వనించు పిలుపు
**TELUGU**

*India's National Spiritual Newspaper* ₹ 10/-

1969 TO 2029 ECHO OF HIS CALL SINCE 1950

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI | YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 AUGUST | No. 09


## THE HOLY BIBLE
Please memorize this portion

కీర్తనలు 136:1-10

1. యెహోవా దయాళుడు ఆయనకు కృతజ్ఞతా-స్తుతులు చెల్లించుడి ఆయన కృప నిరంతర-ముండును.
2. దేవదేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి ఆయన కృప నిరంతరముండును.
3. ప్రభువుల ప్రభువునకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి ఆయన కృప నిరంతరముండును.
4. ఆయన ఒక్కడే మహాశ్చర్యకార్యములు చేయు-వాడు. ఆయన కృప నిరంతరముండును.
5. తన జ్ఞానముచేత ఆయన ఆకాశమును కలుగజేసెను. ఆయన కృప నిరంతరముండును.
6. ఆయన భూమిని నీళ్లపైన పరచినవాడు. ఆయన కృప నిరంతరముండును.
7. ఆయన గొప్ప జ్యోతులను నిర్మించినవాడు. ఆయన కృప నిరంతరముండును.
8. పగటి నేలుటకు ఆయన సూర్యుని చేసెను. ఆయన కృప నిరంతరముండును.
9. రాత్రి నేలుటకు ఆయన చంద్రుని నక్షత్రములను చేసెను. ఆయన కృప నిరంతరముండును
10. ఐగుప్తుదేశపు తొలిచూలులను ఆయన హతము చేసెను. ఆయన కృప నిరంతరముండును.



## క్రీస్తుకొరకు మంచి సైనికుడిగా ఉండుటకు మీరు పిలువబడ్డారు!
## You are called to be a good SOLDIER FOR CHRIST!

సహోదరి. ఏంజెలిన్



మన తిరిగిలేచిన, పరిపాలించుచున్న, త్వరలో రాబోవు రాజు మరియు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో మీకు శుభములు.

మా తండ్రియైన, పాస్టర్. యస్ శ్యామ్ సెల్వ రాజ్, ప్రతి ధ్వనించు పిలుపు పరిచర్యల నమ్మదగిన సహకారులు మరియు సిబ్బంది తరఫున, ఈ సంతోషకరమైన మరియు ఆశీర్వాదకరమైన 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా ప్రతి భారతీయుడికి మేము మా హృదయపూర్వక శుభములను తెలియజేయుచున్నాము.

ఈ చారిత్రక ఘట్టం మనకు అనుగ్రహించబడిన స్వాతంత్ర్యమును అమూల్యమైనదిగా భావించాలని గుర్తుచేస్తుంది. మనమధ్య ఐక్యత బంధములను బలపరుస్తుంది, మరియు ప్రకాశవంతమైన, సమాధానకరమైన మరియు మన ప్రియమైన దేశము కొరకు నిరీక్షణతో నిండిన భవిష్యత్తు వైపునకు కలిసి పనిచేయుటకు మనకు స్ఫూర్తినిస్తుంది.

మనము మన దేశ స్వాతంత్ర్య దినోత్సవమును జరుపుకొనుచుండగా, మన హృదయాలు సాధారణముగా మన స్వాతంత్ర్యము కొరకు తమ ప్రాణములను ఇచ్చిన ధైర్యవంతులైన స్త్రీ, పురుషుల లెక్కలేని త్యాగములపట్ల కృతజ్ఞతతో నిండుతాయి.

తరువాయి భాగము 3వ పేజీలో


## ప్రతిధ్వనించు పిలుపు
### క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!



ప్రతిరోజు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత

2 నిమిషముల వర్తమానము!

ఇంగ్లీషు, హిందీ భాషలలో- 1 AM

తమిళము మరియు తెలుగు భాషలలో - 2 AM

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము 8:30 మరియు 6 PM

మీరు ఆశీర్వదింపబడినట్లయితే దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మీరు ప్రేమించే మరియు లక్ష్యపెట్టువారితో షేర్ చేయండి.

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## *from your dearly beloved brother...*





**మా మిషన్ విధానము**

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయైయి ఉన్నది.


**HON. EDITOR-IN-CHIEF**
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

**EX MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**GENERAL MANAGER**
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

**ADMINISTRATION**
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

**EDITORIAL BOARD**
Sis. Sajini Cherian
Rev. Dr. J. John Rajarathnam, B.E.S., B.D., M.Th.
Rev. Dr. K.R. Rajasekaran
Adv. N. Balaji, B.Com., M.L.

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293
Cell : (+91) 98410 71852, 98412 71858

**E.MAIL**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

**YOUTUBE CHANNEL**
Echo of His Call


### యెహోవా ధర్మశాస్త్రము ననుసరించి నిర్దోషముగా నడుచుకొనువారు ధన్యులు! - కీర్తన 119:1.

క్రీస్తునందు ప్రియమైన స్నేహితులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు ఆశ్చర్యకరమైన నామములో మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు!

మన ప్రభువైన యేసుక్రీస్తుచేత మీరు ఆశీర్వదించబడ్డారు. మీ మహిమగల భవిష్యత్తు కొరకు ఆయన నూతన ద్వారములను మరియు అవకాశములను తెరుస్తాడు. మనము ప్రతి పరిస్థితిలో ఆయనను విశ్వసించగలము, మేము చేసిన విధముగానే. ఏది ఏమైనా, ప్రభువు యెదుట నమ్మకముగా నడుచుటకు మనము చాలా జాగ్రత్తగా ఉండవలెను.

సజీవులున్న దేశములలో యెహోవా సన్నిధిని నేను కాలము గడుపుదును. - కీర్తన 116:9.

వచ్చే సంవత్సరము ప్రారంభమునుంచి, ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక యొక్క ప్రతి కాపీకి పోస్టల్ చార్జీగా మేము 2 రూపాయలు చెల్లించవలసియుంటుందని గ్రహించాము. ఇది మా పరిచర్యమీద ఎంతో ఆర్థిక భారమును ఉంచుతుంది. కాబట్టి, మన గౌరవనీయ సమాచార మంత్రి మరియు దేశ గౌరవ ప్రధాన మంత్రి అను మొదలగువారు ప్రస్తుత పోస్టల్ చార్జీలనే రిజిస్టర్డ్ మాసపత్రికలకు అనగా ప్రతిధ్వనించు పిలుపు వంటి పత్రికలకు కొనసాగించులాగున దేవుడు వారి హృదయములలో కార్యము చేయులాగున మీరు ప్రార్థన చేయాలని మేము వినయముతో మనవి చేయుచున్నాము. మన గౌరవ ప్రధాన మంత్రిని మరియు ఆయన టీమ్‌ను మంచి ఆరోగ్యము, బుద్ధి మరియు దీర్ఘాయుష్షును దేవుడు అనుగ్రహించును గాక.

2026 జూలై 04వ తేదిన నిర్వహించిన మా నెహెమ్యా బైబిల్ కళాశాలల 26వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును దేవుడు కృపతో ఆశీర్వదించాడు.



మా నెహెమ్యా బైబిల్ కళాశాలల 26వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమము

37 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ తీసుకున్నారు మరియు దేవుని మహిమగల పరిచర్య కొరకు ప్రత్యేకపరచబడ్డారు. వారు సువార్తికులుగా, కాపరులుగా, మరియు క్రైస్తవ పరిచర్యలోని ఇతర విషయాలలో సేవించుటకు మిషన్ ఫీల్డులకు పంపించబడ్డారు.

సువార్తికులు. బెంజమిన్ మోజెస్, గొప్ప దైవజనుడు మరియు శ్రేష్ఠమైన సువార్తికుడు మరియు మళయాళవు భాషలో ప్రతిధ్వనించు పిలుపు ఉప సంపాదకుడు తన భార్యయైన శ్రీమతి ప్రమీల బెంజమిన్ మరియు కుమార్తెయైనటువంటి కుమారి ప్రమీల బెంజమిన్‌తో కలసి మా ప్రధాన కార్యాలయమును దర్శించారు. మరియు మాతో ఆశీర్వాదకరమైన సహవాసమును కలిగియుండిరి. వారిని బట్టి మేము దేవునికి ఎంతో కృతజ్ఞులమై యున్నాము.

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) · BIBLECOR - Postal Courses (3 languages) · YouTube Ministry · Online Courses · Theological Correspondence Courses (2 languages) · Church Planting · Nehemiah Bible Colleges · Gospel Printing Press · Great Commission Partners · St. Paul's Matriculation School · Crusades · Community Development



సువార్తికులు. బెంజమిన్ మోజెస్, ఉప సంపాదకులు ( సంశయాళమ్)
మరియు కుటుంబము

భారతదేశము దాదాపు 150 కోట్ల జనాభాతో నిండిన గొప్ప ప్రజాస్వామ్య దేశము. లెక్కల ప్రకారము క్రైస్తవులు 2 శాతము మాత్రమే ఉన్నారు. కాబట్టి, యేసుక్రీస్తు సువార్తతో సువార్త వినని వారిని చేరుటకు మేము గొప్ప బాధ్యతను కలిగియున్నాము.

ఈ వర్తమానము మీరు చదువుచుండగా, ప్రభువు మీ హృదయముతో మాట్లాడి ఈ పరిచర్యలో పాలుపంపులు పొందుటకు మిమ్ములను నడిపిస్తే, ఆయన నడిపింపు ప్రకారము చేయుటకు మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. దయచేసి మీ స్థానిక కాపరులు మరియు పరిచారకులను మీ ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొని ప్రభువు మిమ్ములను బలపరచు రీతిని వారికి సహకారము చేయుము. మేము మీ కొరకు నిరంతరము ప్రార్థించుచున్నాము మరియు దేవుడు మిమ్ములను ఎంతగానో ఆశీర్వదించాలని ప్రార్థించుచున్నాము.

కోత నిజముగా విస్తారముగా ఉన్నది, అయితే పనివారు కొద్దిమందియే ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను. మత్తయి 9:37-38.

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,
E.mail : sam@echoofhiscall.org

## 1వ పేజి తరువాయి భాగము

వారి ధైర్యము, పట్టుదల, మరియు కదలని సమర్పణ పునాదియైనది దీనిపైనే మన స్వాతంత్ర్యము కట్టబడినది. 80 దశాబ్దముల క్రితము నివసించిన వారు స్వాతంత్ర్యము కొరకు వారి ప్రాణములను త్యజించారు. ఇప్పుడు వారి త్యాగ ఫలితమును మనము అనుభవిస్తున్నాము. వారి రక్తము విత్తనముగా మారినది దానినుండియే మన దేశ స్వాతంత్ర్యము అభివృద్ధి చెందినది.

ఇది నాకు మరొక గొప్ప త్యాగమును జ్ఞాపకము చేస్తుంది. -2,000 సంవత్సరములకు పూర్వము సిలువమీద మన ప్రభువైన యేసుక్రీస్తు తన ప్రాణమును త్యాగము చేశాడు. అతని అమూల్యమైన రక్తము మనకు ఎంతో గొప్ప మరియు నిత్య స్వాతంత్ర్యమును సంపాదించినది. పాపమునుండి, రోగమునుండి, చెడు వ్యసనములకు లోనగుట, ఆత్మసంబంధమైన దాసత్వము మరియు తరతరముల శాపములు.

దేవుని వాక్యము ప్రకటించునదేమనగా.

ఆయన మన కొరకు శాపగ్రస్తుడాయెను (గలతీ... 3:13).

తన త్యాగము ద్వారా, మనము చీకటి నుండి విడిపింపబడి ఆశ్చర్యకరమైన ఆయన వెలుగులోనికి తీసుకొనివచ్చాడు. యేసుక్రీస్తు తనకు తానుగా ఈవిధముగా చెప్పాడు.

మీరు సత్యమును ఎరుగుదురు, మరియు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును. యోహాను 8:32.

దేవునికి స్తోత్రము- మనము నిజముగా యేసుక్రీస్తునందు విడుదల పొందాము!

యేసుక్రీస్తు మరియు తుపాను:

మార్కు సువార్త 4వ అధ్యాయములో, శిష్యులు భయంకరమైన తుపానును ఎదుర్కొనుచున్నప్పుడు, యేసుక్రీస్తు ఓడలో నిద్రించుచున్న శక్తివంతమైన వివరణను గురించి మనము చదువుకుంటాము. ఆయన శిష్యులు తీవ్ర తుపానును ఎదుర్కొన్నారు. భయము చేత, వారు ఆయనను లేపి ఈ విధముగా కేకలు వేశారు:

బోధకుడా, మేము నశించిపోవుచున్నాము నీకు చింతలేదా?

యేసుక్రీస్తు లేచి, గాలిని సముద్రమును గద్దించి వారి విశ్వాసమును గురించి సవాలు చేశాడు. సృష్టిపై ఆయన అధికారమును తాము కళ్లతో చూచిన తరువాత వారు ఆశ్చర్యమునకు గురియయ్యారు.

మార్కు 4:36 సెలవిచ్చునదేమనగా:

ఆయనను ఉన్నపాటున వారు చిన్న దోనెలో తీసికొనిపోయిరి.

యేసుక్రీస్తు నిరంతరము పరిచర్యచేయుచున్నాడు, ఆయన శారీరకముగా అలసిపోయాడు, మానసికముగా అలసిపోయాడు, ప్రజలనుండి దూరముగా ఉండి విశ్రాంతి తీసుకొనవలసిన అవసరము ఉన్నది- తన శిష్యులతో నెమ్మదితో సమయమును గడుపుట.

ఆయనను ఉన్నపాటున వారు తీసుకొనిపోయిరి - అలసిపోయారు, విశ్రాంతి తీసుకొనవలసిన అవసరతలో ఉన్నారు. ఓడ తన ప్రయాణమును ప్రారంభించిన వెంటనే, యేసుక్రీస్తు నిద్రించడము ప్రారంభించాడు.




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మా చిరునామా :

మీ సహకారము మేము చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
ఫోన్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

మనలో అనేకులు దీనితో సంబంధము కలిగియుండినవారు. పగలంతయు కష్టపడి పరిచర్య చేసిన తరువాత, బాధ్యతలు, లేక సేవ జరిగించిన తరువాత, మనము నెమ్మదిగా ఉండు స్థలమును కనుగొందుము ఎలయనగా అలసట మనలను జయించి వేస్తుంది.

అయినప్పటికి ఇదే వచనములో, ఒక చిన్న అయితే ప్రాముఖ్యమైన వివరణ అది తరచుగా తప్పుగా చూడబడుతుంది - వివరణ అత్యసంబంధమైన లోతైన ప్రత్యక్షతను మోసుకొనిపోవుచున్నది:

అయనతో కూడ ఇతర చిన్న దోనెలు కూడ ఉండెను.

మార్కు గారు మాత్రమే ఈ వివరమును వ్రాశారు. మార్కు సువార్త అనేక స్పష్టమైన కన్నులతో చూచిన వివరణలను కలిగియున్నది, యేసుకు అతి సమీపముగా ఉన్న శిష్యులలో ఒకరైన పేతురు చేపలు పట్టు ద్వారా ప్రభావితము చెంది ఉంటారని విశ్వసించుచున్నాను.

మార్కు ప్రత్యేకముగా అనేక వివరములను వ్రాశారు, క్రింద ఉన్నవాటిని మనము చూడగలము:

- యేసుక్రీస్తు తలగడమీద నిద్రించుచున్నారు (మార్కు 4:38)
- ఐదు వేల మందిని పోషించు సమయములో అక్కడ పచ్చిక యుండెను (మార్కు 6:39).
- యాభై మరియు వందమందిగా వరుసలు వరుసలుగా కూర్చున్నారు (మార్కు 6:40).
- గ్రుడ్డివానిని రెండు దశలుగా స్వస్థపరచుట (మార్కు 8:22-25).

కాబట్టి, మార్కు వ్రాయునప్పుడు, ... ఇతర చిన్న దోనెలు అయనతోకూడ ఉండెను, ఇది అనవసరమైన వివరణ కాదు. ఇది శక్తివంతమైన ఆత్మీయ సత్యము:

మీ జీవితము గమనించబడుతుంది. మీ తుపానులు గమనించబడుచున్నాయి. విడుదలకు సంబంధించి మీ సాక్ష్యము ఎవరో ఒకరి స్వాతంత్ర్య-మునకు ద్వారముగా మారుతుంది. తుపాను మధ్యలో యేసుక్రీస్తును అనుసరించిన చిన్న ఓడలను బట్టి నేను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

## చిన్న దోనెలు మనకు ఏమి జ్ఞాపకము చేయుచున్నాయి?

### 1. జ్ఞాపకముంచుకొనుము: వింటున్నలను గమనించుచున్న చిన్న దోనెచేత మీరు చుట్టుబడియున్నారు.

తన గుణాతిశయములను ప్రకటించుటకు దేవుడు మనలను పిలిచారు:

అంతేకాక మీరు చీకటిలో ఉండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్ములను పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము మీరు ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు. (1 పేతురు 2:9).

మనకొరకు మాత్రమే మనము క్రీస్తునందు స్వాతంత్ర్యమును పొందుకొనలేదు, అయితే మన జీవితములలో అయన వెలుగు ప్రకాశించి మరియు అయన వద్దకు ఇతరులను నడిపించునదిగా ఉండాలి.

మనము దానిని గ్రహించిన లేక గ్రహించక-పోయినప్పటికి, ప్రజలు మనలను గమనించుచున్నారు- మన విశ్వాసము, మన వైఖరి, మన మాటలు, మన క్రియలు, ఒత్తిడి క్రింద మన స్పందనలు, మరియు జీవిత తుపానులలో మనకుగా మనము ప్రవర్తించు విధము అను మొదలగువాటిని.

యేసుక్రీస్తు చెప్పారు:

మనుష్యులు మీ సత్క్రియలు చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగును ప్రకాశింపజేయుడి. మత్తయి 5:16.

తుపానుల మధ్యలో, మన జీవితములు దేవుని మంచితనమును బయలుపరచునుగాక మరియు పరలోకమందున్న మన తండ్రిని ఇతరులు మహిమ-పరచునట్లు చేయునుగాక.

ఎందుకు ఆ చిన్న దోనెలు యేసు దోనెను అనుసరించాయో నాకు తెలియదు. కావచ్చు:

- కొందరు త్వరతతో అనుసరించారు.
- కొందరు అయనను అనుసరించారు ఎలయనగా వారు అయన క్రియలచేత ఆశ్చర్యమునకు గురియయ్యారు.
- కొందరు అయనను గమనించి విమర్శించుటకు అనుసరించారు.
- కొందరు అనుసరించారు ఎలయనగా వారు వాక్యము పట్ల ఆకలి కలిగియుండిరి.
- కొందరు దగ్గరగా ఉన్నారు, చేపలు పట్టువారు మరియు ప్రయాణికులు కాబట్టి వెంబడించారు.

వారి కారణము ఏదైనప్పటికి, తుపానులు వచ్చినప్పుడు ఏ విధముగా శిష్యులు సాక్ష్యులుగా ఉన్నారు వారు సాక్ష్యులయ్యారు.

మన చుట్టు ఉన్న ఈ చిన్న దోనెలు ఏవంటే?

- మన పిల్లలు
- మన జీవిత భాగస్వామి
- మన కుటుంబ సభ్యులు.
- మనతోటి పనివారు.
- మన ఇరుగుపొరుగువారు
- మన సంఘ కుటుంబము
- మన కమ్యూనిటీ

మీరు మీ జీవితములో ఒంటరిగా ప్రయాణము చేయుటము లేదు. మీ చుట్టు ఈ చిన్న దోనెలు ప్రయాణము చేస్తు మీ ప్రయాణమును గమనించుచున్నాయి.

### 2. జ్ఞాపకముంచుకొనుము: మీరు యేసుక్రీస్తును మోసుకొనిపోవుదురు- అవి కాదు.

శిష్యుల దోనె మరియు ఇతర చిన్న దోనెలకు మధ్య తేడా తుపాను కాదు- అది యేసుక్రీస్తు యొక్క సన్నిధి.

చిన్న దోనెలు కూడ అదే నీటిమీద ఉన్నాయి మరియు అదే తుపానును ఎదుర్కొన్నాయి, అయితే యేసుక్రీస్తు ఆ దోనెలలో లేరు.

ఏది ఏమైనా, మనము వెళ్లిన ప్రతి చోటికి యేసుక్రీస్తును మోసుకొనిపోతాము. మనము పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నాము. యేసుక్రీస్తు సన్నిధి మనతో కూడ ఉన్నది.

అయినప్పటికి మన చుట్టు అనేకులు అయన లేకుండానే జీవించుచున్నారు - భయము, ఆశలేక, నిరీక్షణ లేని తనము, ఆత్మీయ దాసత్వము మరియు పాపము అనే బంధకములు అనే ఉచ్చులలో ఉన్నారు. యేసుక్రీస్తును మోసుకొనిపోవుచున్న మనవంటివారు ఏ విధముగా స్పందిస్తారు, మాట్లాడుదురు మరియు జీవించుదురు అని వారు గమనించుచున్నారు.

యేసుక్రీస్తు ప్రకటించినదేమనగా:

ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది
బీదలకు సువార్త ప్రకటించుటకై
అయన నన్ను అభిషేకించెను
చెరలో నున్నవారికి విడుదలను,
గ్రుడ్డివారికి చూపును, (కలుగును) ప్రక-టించుటకును
నలిగినవారిని విడిపించుటకును
ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును
అయన నన్ను పంపియున్నారు. లూకా 4:18.

దీనిని జ్ఞాపకముంచుకొనుము.

మీరు స్వాతంత్ర్యమునకు రాయబారులు:

దేవుడు మిమ్ములను స్వతంత్రులనుగా చేశారు కావున మీ చుట్టు ఉన్న చిన్న దోనెలకు మీరు అయన ఇచ్చు స్వాతంత్ర్యమునకు సాధనములుగా మార-వచ్చును.

మీ దోనెలో ఎవరు ఉన్నారో మీరు మరచిపోవద్దు- ఎవరు లేరో.

మీ జీవితము ప్రజలు ఇప్పటికే చదువుచున్న వర్తమానము.

ఏ వర్తమానము మీరు ప్రకటించుచున్నారు?

### 3. జ్ఞాపకముంచుకొనుము. తుపాను ప్రతి దోనెను తాకుతుంది

యేసుక్రీస్తు ఉన్న దోనెకు మాత్రమే తుపాను రాలేదు అయితే సముద్రముమీద ఉన్న ప్రతి దోనెకు తుపాను ప్రభావము వచ్చినది.

విశ్వాసులు మరియు అవిశ్వాసులు తుపానులను ఎదుర్కొందురు.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఆగష్టు 19 2026నుండి 2026 సెప్టెంబర్ 18వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

ఆగష్టు 19. బాధ్యాయుతమైన సహకారముతో అనగా ప్లేట్ మేకర్స్, ప్లేట్ గ్రైండర్స్, స్క్రీన్ ప్రింటర్స్ మరియు ఇతరులతో ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలను ఆశీర్వదించినందుకు.

ఆగష్టు 20. మా నెహెమ్యా బైబిల్ కళాశాల సిబ్బంది మరియు వారి కుటుంబముల ఆశీర్వాదములను బట్టి.

ఆగష్టు 21. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది మరియు విద్యార్థులను ఆశీర్వదించినందుకు.

ఆగష్టు 22. ఆగష్టు 10 2026వ తేదిన నిర్వహించబోవు 57వ వార్షికోత్సవమును ఆశీర్వదించినందుకు.

ఆగష్టు 23. మా మిషన్ పనివారి గొప్ప సమర్పణను బట్టి

ఆగష్టు 24. మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబముపట్ల ఆయన శ్రద్ధను బట్టి

ఆగష్టు 25. గత నెలలో మా అక్కరలన్నిటిని తీర్చినందుకు.

ఆగష్టు 26. మా సంఘములకు నూతన ఆత్మలను చేర్చుచున్నందుకు.

ఆగష్టు 27. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, ప్రార్థనా మనవులను విన్నపించు భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబముల మీద దేవుని ఆశీర్వాదములను బట్టి.

ఆగష్టు 28. 2026-2027 అకాడమిక్ సంవత్సరమునకుగాను మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క నూతన అడ్మిషన్లను బట్టి.

ఆగష్టు 29. మా ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములను కాపాడు-చున్నందుకు.

ఆగష్టు 30. నీతి విషయములో మరియు ఆర్థికముగా మాకు సహకరించు భాగస్వాములతో మమ్ములను ఆశీర్వదించినందుకు.

ఆగష్టు 31. ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక పరిచర్య నమ్మకముగా సహకరించు ఉప సంపాదకులతో మా పరిచర్యను ఆశీర్వదించి-నందుకు.

సెప్టెంబర్ 01. ఐక్యతతో మరియు ఏకమనస్సుతో తమ బాధ్యతలను నిర్వహించు సమర్పణ కలిగిన ఉద్యోగులతో మమ్ములను ఆశీర్వదించినందుకు.

సెప్టెంబర్ 02. మా ప్రధాన సంఘములో ఉన్న యౌవనుల కొరకు యౌవన సహవాసమును ఆశీర్వదించినందుకు.

సెప్టెంబర్ 03. మా మిషనరీలను మరియు మిషన్‌ఫీల్డులలో వారి కుటుంబములను కాపాడుచున్నందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

సెప్టెంబర్ 04. ఈ నెలలోని ప్రతి అక్కరను దేవుడు తీర్చునట్లు

సెప్టెంబర్ 05. 2026 -2027వ అకాడమిక్ సంవత్సరము కొరకు మా నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు

సెప్టెంబర్ 06. 2026 -2027వ అకాడమిక్ సంవత్సరము కొరకు మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల విద్యార్థులందరిని బట్టి.

సెప్టెంబర్ 07. మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను బట్టి.

సెప్టెంబర్ 08. భారతదేశములో సువార్త అందని ప్రదేశములకు సువార్తతో చేరునట్లు మమ్ములను బలపరచుచున్నందుకు.

సెప్టెంబర్ 09. మా పరిచర్య కార్యక్రమములు మరియు భవిష్యత్తు విస్తరణ కొరకు.

సెప్టెంబర్ 10. మా ప్రింటర్, అసిస్టెంట్ ప్రింటర్, మరియు ముద్రణా-యంత్రములో ఉద్యోగులందరికొరకు.

సెప్టెంబర్ 11. ప్రపంచమంతట ఉన్న స్త్రీలు మరియు పిల్లల క్షేమము మరియు కాపుదల కొరకు.

సెప్టెంబర్ 12. మద్యమునకు బానిసలైనవారు మరియు చెడు పనులు చేయువారు మారుమనస్సు పొందునట్లు

సెప్టెంబర్ 13. అన్ని దేశాల మధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు.

సెప్టెంబర్ 14. క్రైస్తవ ప్రసంగీకులు ధైర్యముగా మరియు రాజీలేకుండ సువార్తను ప్రకటించుటకు.

సెప్టెంబర్ 15. అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములపై దేవుని ఆశీర్వాదము మరియు కాపుదలను బట్టి.

సెప్టెంబర్ 16. చెరసాలలో పరిచర్య చేయుచున్న పరిచారకులను బట్టి.

సెప్టెంబర్ 17. మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారికి పలురకము-లైన పరిచర్యల కొరకు కావలసిన నూతన దర్శనము కొరకు.

సెప్టెంబర్ 18. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడునట్లు మరియు క్షేమము కొరకు.

4వ పేజీ తరువాయి భాగము

యేసుక్రీస్తు మన దోనెలో ఉన్నాడంటే దాని అర్థము మనము ఎన్నటికిని తుపానులను ఎదుర్కొనము అని కాదు - అయితే దాని అర్థము ప్రతి తుపానుకంటే గొప్ప వాడైన రక్షకుడిని మనము కలిగియున్నాము.

మన తుపానులు క్రింది వాటి ద్వారా రావచ్చును.

- ఉద్వేగపూరితమైన యుద్ధములు
- ఆర్థికపరమైన ఒత్తిడులు
- కుటుంబ ఇబ్బందులు
- ఆరోగ్య సవాళ్లు
- ఆత్మసంబంధమైన దాడులు

మన స్వంత నొప్పిమీద మాత్రమే మనము కేంద్రీకరించునట్లు తుపానులను శత్రువు ఉపయోగిస్తాడు. మన చుట్టు ఉన్న చిన్న దోనెలను మరచిపోవునట్లు చేస్తుంది. అతడు మనలను క్రిందివాటితో ముంచెత్తాలని కోరుకొనుచున్నాడు.

- చింత మరియు ఉద్వేగపూరితమైన భారములు
- కుటుంబ బాధ్యతలు
- ఆర్థిక కష్టములు
- శారీరక బలహీనత
- ఆత్మసంబంధమైన అలసట

మనము మన స్వంత ఇబ్బందులచేత పూర్తిగా దహించబడినప్పుడు, మన ప్రార్థనలు, ప్రోత్సాహము, కనికరము మరియు సాక్ష్యము ఇతరులు అక్కరగా కలిగియున్నామని గమనించుటలో మనము విఫలమవుతాము.

అయితే తుపానుకు పైగా లేవనెత్తబడుటకు దేవుడు మనలను పిలుచుచున్నాడు.

యెషయా 40:31 ప్రకటించునదేమనగా:

యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు

వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు

అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు.

ఒంటరి లోయ ద్వారా మీరు నడుచుచున్నారని మీరు భావించవచ్చును, భరించుటకు భారమైన భారములను మోసుకొనుచున్నారని భావించవచ్చును, తుపాను నుండి తప్పించుకొనుటకు కోరుకొనుచు ఉండవచ్చును. అయినను మిమ్ములను పిలిచినవాడు నమ్మదగినవాడు.

ఈ రోజు మీరు ఎదుర్కొనుచున్న తుపాను మీ ప్రయాణమును గమనించుచున్న లెక్కలేని చిన్న దోనెలకు స్వాతంత్ర్యము మరియు నిరీక్షణను తీసుకొని వచ్చే సాక్ష్యముగా మారవచ్చును.

ప్రస్తుతము మీరు అనుభవించుచున్న చిన్న యుద్ధము, ఇతరులకు దానిని ఆశీర్వాదకరముగా మార్చును-మీరు ఎరుగని వారికి కూడ.

ధైర్యముగా ఉండుము.

మీ దోనెలో యేసుక్రీస్తును కలిగి ఉండుట అనగా ఏమిటో చిన్న దోనెలకు చూపించుము.

## 4. తుపానుయందు మీ స్పందన చిన్న దోనెలమీద ప్రభావము చూపుతుంది

శిష్యులు భయపడి కేకవేసినప్పుడు:

బోధకుడా, మేము నశించిపోవుచున్నాము నీకు చింతలేదా? వారి చుట్టు ఉన్న చిన్న దోనెలు భయముతో నిండియుండి ఉండవచ్చును.

యేసును కలిగియున్న దోనెనే భయపడితే, ఇతర చిన్న దోనెలు ఎటువంటి నిరీక్షణను కలిగియుంటాయి?

అపాయములో మీ స్పందన నెమ్మదిగా ఉన్న సమయములో మీరు మాట్లాడిన వాటికంటే గట్టిగా మాట్లాడతాయి.

నిరీక్షణలేనివారివలె మీరు స్పందిస్తారా? లేక తుపానులో మీతో ఉన్న వానిని బయలుపరచుదురా?

ముగ్గురు హెబ్రీ యౌవనస్థులు ప్రకటించినదేమనగా:

మేము సేవించుచున్న దేవుడు మమ్మును కాపాడుటకు సమర్థుడు... అయితే ఆయన కాపాడకపోయినను..(దానియేలు 3:17-18).

ఎంతటి శక్తివంతమైన విశ్వాసపు మాటలు:

ఆయన మమ్ములను కాపాడకపోయినను,

పరిస్థితులమీద ఆధారపడని అటువంటి విశ్వాసమును మీరు కలిగియున్నారా?-దూరమునుండి చూస్తున్న ప్రతి చిన్న దోనెను స్థిరపరచు విశ్వాసము??

పౌలు ఈ విధముగా ప్రకటించాడు:

నేను నమ్మినవానిని ఎరుగుదును... 2 తిమోతి 1:12.

తుపానుయందు మీ విశ్వాసము మరొకరు బలపడుటకు సాధనమవును.

## 5. జ్ఞాపకముంచుకొనుము: మీ విడుదలమీద చిన్న దోనెలు ఆధారపడతాయి

యేసుక్రీస్తు తుపానును గద్దించి నిమ్మళపరచినప్పుడు, ఆయన చుట్టు ఉన్న ప్రతి దోనె ఆయన శక్తి యొక్క ప్రభావమును అనుభవించాయి. అద్భుతకార్యము కేవలము శిష్యులకు మాత్రమే కాదు, దగ్గర ఉన్న ప్రతి దోనెకు కూడ సమాధానమును తీసుకొని వస్తుంది.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, కొన్నిసార్లు కష్టముల, తుపానులు, శ్రమలు మరియు ఊహించని కాలముల ద్వారా నడచుటకు దేవుడు మనలను అనుమతించును. ఏలయనగా ఇతరులకు మనము నిరీక్షణ తీసుకొనివచ్చునట్లు మన విడుదలను ఆయన ఉపయోగించును.

మీ పురోగతి మరొకరి ఆశీర్వాదకరముగా మారుతుంది.

మరొక వ్యక్తికి మీ ప్రార్థనలు ద్వారములు తెరుస్తాయి.

మీ పట్టుదల నిశ్శబ్దముగా ఇబ్బంది పడుచున్న మరొకరిని బలపరుస్తుంది.

తరువాయి భాగము 9వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Rush for Admission!
Medium : Tamil (Part Time)
Hindi (Part Time)
Diploma in Theology &
Bachelor of Theology
Qualification :
10th Standard & above
Contact :
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 56 years
The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

| | | |
|---|---|---|
| 1. ప్రార్థన కార్యక్రమము | - | 24 గంటలు |
| 2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది |
| 3. ప్రతిధ్వనించు పిలుపు | - | మాస పత్రికలు |
| ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్ | | |
| 4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్) | | |
| 5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు మరియు తమిళము |
| 6. శాఖ సంఘములు | : | పంతోషపురము, బాలాజీనగర్ మరియు వేలచెరి |
| 7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్) | | |
| 8. శిక్షణ కార్యక్రమములు | | |
| 9. క్రూసేడులు | | |
| 10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట | | |
| 11. సువార్త ముద్రణా యంత్రము | - | ప్రచురణలు |
| 12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల | - | గ్రామ అంతర్గ ఉన్నత పాఠశాల |
| 13. సండేస్కూల్స్ (సేవకి) | : | ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు |
| (వేలచెరి, బాలాజీనగర్ మరియు పంతోషపురము) | : | ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు |
| 14. తెల్లవారుజామున కార్యక్రమము | : | ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు |
| 15. ప్రారంభ ప్రార్థన | : | ఆదివారము ఉదయము 8 గంటలకు |
| 16. తమిళ్ కార్యక్రమము | : | ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు |
| 17. యౌవనుల మీటింగ్ | : | ఆదివారము ఉదయము 11 గంటలకు |
| 18 సహవాస భోజనము | : | ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు |
| 19. తెలుగు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 20. హింది కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 5 గంటలకు |
| 21. తమిళ్ మరియు ఇంగ్లీషు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 6 గంటలకు |
| 22. అభిప్రాయ సమయము | : | ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు |
| 23. స్త్రీల ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 5:30 గంటలకు |
| 24. హింది ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 7 గంటలకు |
| 25. పురుషుల ప్రార్థన | : | శుక్రవారము సాయంకాలము 7 గంటలకు |
| 26. శిష్యత్వపు సమావేశము | : | శనివారము సాయంకాలము 6 గంటలకు |
| 27. గృహ కూడికలు | : | మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం. |
| 28. ప్రత్యేక ప్రభువు బల్ల | : | ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం. |
| 29. పరిచారకుల పునఃసమీక్ష సమావేశము | : | మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు |
| 30. తల్లిదండ్రుల ప్రార్థన | : | మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 31. రాత్రి ప్రార్థన | : | రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు |
| 32. ఉపవాస ప్రార్థన | : | మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు |
| 33. ప్రభువు బల్ల | : | రెండవ ఆదివారపు కార్యక్రమములు |
| 34. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన | : | ప్రతిరోజు రాత్రి 10 గంటలకు |
| 35. ఉజ్జీవమైన ధ్యానము | : | ప్రతిరోజు ఉదయము 9 గంటలకు |
| 36. కార్యాలయము | : | ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప) |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
**Echo of His Call,** Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## మీరు నూరంతలుగా ఫలమును అనుభవించుదురు మరియు నిత్యజీవమును స్వతంత్రించుకొందురు!

చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనినైనను నీ శక్తిలోపము లేకుండ చేయుము... ప్రసంగి 9:10.

గాలిని గురుతుపట్టువాడు విత్తడు, మేఘములను కనిపెట్టువాడు కోయడు ...ప్రసంగి 11:4.

బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు మరియు బైబిల్ కళాశాలల ద్వారా అందరికి లోతైన బైబిల్ సత్యములను బోధించుటకు నేను చాలా కాలముగుండి కోరిక కలిగియుంటిని. ఈ భారము నా హృదయములో ఎంతో లోతుగా ఉండెను మరియు సంవత్సరములు గడుచుకొలది ఈ భారము ఎక్కువగు-చుండెను. ఏది ఏమైనా, నేను నిస్సహాయ స్థితిలో నాకుగా నేను ఉంటిని. నేను ఆర్థిక సహాకారము లేనివాడిగా మరియు ఈ దర్శనము విషయములో నాకు సలహా ఇచ్చి నడిపించువారు ఎవరు లేకుండిరి. ఆ సమయమున, నా కుటుంబము మరియు నేను పేదరికములో నివసించుచుంటిమి, కొన్ని సౌకర్యము-లతో ఒక చిన్న ఇంటిలో గొప్ప కష్టమును అనుభవిం-చుచు ఉంటిమి.



1980వ సంవత్సరములో, ఇండియా బైబిల్ లిటరేచర్గా పిలువబడిన సంస్థనుండి నేను సువార్త ప్యాకెట్ను పొందుకున్నాను. దానిని తెరచి చూడగా, అందులో అనేక సువార్త కరపత్రికలు మరియు కరస్పాండెన్స్ కోర్సు బుక్లెట్ ఉండెను. నేను వాటిని చదివినప్పుడు, ఎంతగానో ఆకర్షితుడనై అటువంటి కరపత్రికలతోనే భారతదేశములో వివిధ భాషలు మాట్లాడు ప్రజలను చేరుటకు సిద్ధపడియుంటిని. ఆలస్యము లేకుండ, నేను నా పాత సైకిల్తో చెన్నైలోని వేపు దీవముల దగ్గర ఉన్న ఇండియా బైబిల్ లిటరేచర్ కార్యాలయమునకు వచ్చాను.



అక్కడ, నేను శ్రీ నేలు అనే పేరు కలిగిన యౌవనుడిని కలిశాను, ఈ వ్యక్తి శ్రీ వెలయుధమ్గా కూడ పిలువబడ్డాడు,4 ప్రస్తుతము అతడు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా సేవచేయుచున్నాడు. ఆయన కరస్పాండెన్స్ పుస్తకములను చాలా జాగ్రత్తగా ప్యాక్ చేసి మరియు పంపుచుండటము నాకు స్ఫూర్తినిచ్చినది. అదే విధముగా నేను దేవుని మహిమ కొరకు చేయాలని అనుకున్నాను.

నేను అతని దగ్గరకు గౌరవప్రదముగా చేరి కొన్ని కోర్సు పుస్తకములను నాకు ఇవ్వగలరా అని అడిగాను, ప్రతి పుస్తకము 50 పైసలు అని అతడు నాకు తెలియజేశాడు (అర్థ రూపాయి). నేను పేద కుటుంబమునుండి వచ్చానని మరియు ప్రభుత్వ డిపార్టుమెంటులో చిన్నదైన నెలవారీ జీతముతో ఉద్యోగము చేయుచున్నానని వివరించాను. నా పరిస్థితిని చూచి కదలింపబడి, అతడు ఔదార్యముగా పది పుస్తక-ములను ఉచితముగా నాకు ఇచ్చాడు.


అయినప్పటికి, నేను సంతృప్తిచెందలేదు. నాకుగా నేను పంపక విభాగ గదిలో అనేక పుస్తకములు ఉండుట కిటికీ ద్వారా చూశాను. వారు నన్ను పిలిచి, వాటిని తీసుకొనుటకు నన్ను బలవంతము చేస్తు క్రీస్తును గూర్చిన జ్ఞానము లేనివారి చేతులలో పెట్టునట్లుగా నాకు అనిపించినది. నేను అక్కడి నుండి వచ్చుటకు ఇష్టపడలేదు.

కొంత సమయము తరువాత, మరొక తెలివిగల వ్యక్తి నా దగ్గరకు వచ్చి ఈ విధముగా అడిగాడు, ఎవరు నీవు, మరియు ఎందుకు నీవు ఇక్కడ నిలిచి మా కార్యాలయములోనికి చాలా సేపు నుండి చూస్తున్నావు? జీవముగల దేవుడైన యేసుక్రీస్తును సేవించుటకు గొప్ప కోరికతో పరిమితి కలిగిన వనరులతో ఉన్న మనిషిని అని నేను వివరించాను మరియు నాకు ఇంకా ఎక్కువ కరస్పాండెన్స్ పుస్తకములు కావలయునని చెప్పాను. కావలసిన ధనమును తీసుకొని వచ్చినట్లయితే నేను వాటిని కొనుక్కొనవచ్చునని అతడు నాతో చెప్పాడు.

ఆ సమయములో, నేను కష్టమైన నిర్ణయమును తీసుకున్నాను- నా పాత సైకిల్ను అమ్ముటకు నేను ఎన్నుకున్నాను, అదే నా సొత్తుగా మరియు రవాణా సాధనముగా ఉండెను.



నేను వెంటనే దగ్గర ఉన్న సైకిల్ రిపేరి షాపు దగ్గరకు వెళ్లి, 100 రూపాయలకు నా సైకిల్ను అమ్మివేశాను, మరియు 200 కరస్పాండెన్స్ పుస్తక-ములను కొనుక్కున్నాను. ప్రయాణ సాధనమును ఇచ్చి వేయుటను ద్వారా, నా భుజముల మీద మరియు తలమీద వాటిని మోసుకొని దాదాపు 5 కిలోమీటర్లు అనగా వేపు దీవముల నుండి నా ఇంటికి నడుచుకుంటు వచ్చాను.



అటువంటి భారమైన బరువులను మోయుటవలన నాకు అలవాటు లేదు గనుక నేను త్వరగా అలసిపోయాను. రెండు సందర్భములలో, నా భుజముల నుండి జారిపోయి దారిలో పడ్డాయి. నేను నిస్సహాయుడిగా మరియు అవమానపరచబడినవానిగా భావించాను ఎలయనగా కొంతమంది ప్రజలు నా కష్టమును చూచి నన్ను అవమానపరచారు. అయినప్పటికి, దేవుని కృపచేత, నేను ఇంటికి క్షేమముగా చేరి నా బలమంతటితో పుస్తకములను పంచుటను ప్రారంభము చేశాను.

కీర్తిశేషులైన సహోదరుడు యమ్. పాల్‌రాజ్ గారి సహాయముతో, దేవుడు మీ కొరకు నూతన జీవితము అను దానిని ప్రారంభించుటకు నన్ను బలపరచాడు! ఇది కరస్పాండెన్స్ కోర్సు. తరువాత, మేము ప్రతిధ్వనించు పిలుపు నెహెమ్యా బైబిల్ కళాశాలలను ప్రారంభించాము.

అప్పుడు, నా ప్రియమైన స్నేహితుడా, దేవుని రాజ్యము కొరకు నా పాత సైకిల్‌తో నేను విడిపోవాల్సిన సమయము వచ్చినది. నా కుమారుడు మరియు స్నేహితులు దానిని తెలివి తక్కువ పనిగా మరియు అనాయకత్వముగా భావించారు. ఆ నిర్ణయము వలన నేను అటువంటి అవమానమును పొందు-



చున్నాను. అయినప్పటికి నేను దేవుడు వాహనములతో మరియు పరిచర్యలో సహకరించుటకు నమ్మదగిన సహకారులతో నన్ను ఆశీర్వదించాడు.

మరొక సమయములో కూడ నేను వ్యక్తిగతముగా సువార్త సాహిత్యమును నా భుజములమీద మరియు తలమీద మోసుకొని వచ్చాను. నా యౌవన కాలములో బాధకరమైన మరియు అవమానకరమైన అనుభవముగా ఉండెను. అయితే నేను, దేవుడు కార్లు మరియు నన్ను తీసుకొని వెళ్లుటకు చిన్న బస్సులను మరియు సువార్త కర పత్రికలను మరియు పరిచర్యకు సంబంధించిన పనివారిని తీసుకొని పోవుటకు వాహనములను అనుగ్రహించాడు.

ప్రియమైన స్నేహితుడా, మీ జీవితము మరియు మీ భవిష్యత్తుకొరకు దేవుడు ఒక ప్రత్యేకమైన ప్రణాళికను కలిగియున్నారు. మీరు ఇంకను సమయమును కలిగియున్నారు. ఆయన రాజ్యము కొరకు ప్రభువునకు ఏమైనతే మీరు సమర్పించుకుంటారో అది ఎప్పటికిని వ్యర్థము కాదు. యేసుక్రీస్తును మీ ఉదాహరణగా తీసుకొనుము రాజ్యమును కేంద్రీకరించి ఆయన పరిచర్యలో ఏదో ఒక దానిని ఖర్చుపెట్టుము. ముగింపు లేకుండ దేవుని ఆశీర్వాదములు మనకు అనుగ్రహించబడుతాయి.

జ్ఞాపకముంచుకొనుము:

ఒకే ఒక జీవితము, అది త్వరగా గతించిపోతుంది, క్రీస్తుయేసు కొరకు మనము ఏమి చేశామో అది మాత్రమే నిలిచియుంటుంది.

*************

6వ పేజి తరువాయి భాగము

కొన్నిసార్లు తుపానుల ద్వారా వెళ్లుటకు దేవుడు మనలను అనుమతించును కావున మన సాక్ష్యము మరొక వ్యక్తి స్వాతంత్ర్యమునకు మార్గము అవుతుంది.

పౌలు మరియు సీలలను జ్ఞాపకము చేసుకొనుము. వారు చెరసాలలో వేయబడి మరియు బంధించబడినప్పుడు, వారు నిరాశకు తమను తాము అప్పగించుకొనలేదు, బదులుగా, వారు ఆరాధనలో వారి స్వరములను లేవనెత్తారు.

బైబిల్ సెలవిచ్చునదేమనగా:

... అయితే మధ్యరాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి, ఖైదీలు వినుచుండిరి. అపొస్తలుల కార్యములు 16:25.

భయము, అబద్ధములు, మరియు శత్రువు యొక్క ప్రణాళికల చేత చిక్కుబడి మన చుట్టు ఉన్నవారు మనము తుపానుల ద్వారా వెళ్లుచున్నప్పుడు వినుచున్నారు.

వారు ఏమి వినుచున్నారు?

వారు ఆరాధన, విశ్వాసము మరియు విజయమును వినుచున్నారా?

లేక భయము, ఫిర్యాదులు మరియు నిరుత్సాహమును వారు వినుచున్నారా?

అకస్మాత్తుగా:

....మహా భూకంపము కలిగెను, చెరసాల పునాదులు అదిరెను, వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను, అందరి బంధకములు ఊడెను. అపొస్తలుల కార్యములు 16:26.

నా ప్రియమైన సోదర మరియు సోదరీమణులారా, క్రింది పదమును గుర్తించుము.

అందరి.

పౌలు మరియు సీల మాత్రమే కాదు- ప్రతి ఒక్కరు వారి స్వాతంత్ర్యమును పొందుకున్నారు.

వారి దగ్గర ఉన్నవారు, తెలిసిన మరియు తెలియని వారందరు స్వాతంత్ర్యమును అనుభవించారు కారణమేమనగా ఇద్దరు దేవుని సేవకులు కష్ట సమయములోనే ఆరాధించుటకు ఎన్నుకున్నారు.

అది దేవుని కృప యొక్క శక్తి.

మీ ఆరాధన మీరు ఎన్నటికిని మరల చూడకుండ బంధకములనుండి విడుదల పొందుటకు తాళపు చెవిగా మారుతుంది. ఆమేన్!

## అందరి కొరకు స్వాతంత్ర్యము

తన స్వాతంత్ర్యమునకు సాధనములుగా మారుటకు యేసుక్రీస్తు మనలో ప్రతి ఒక్కరిని పిలిచాడు.-శత్రువు ప్రణాళికలు, మోసము, భయము మరియు చీకటి చేత బంధింపబడిన వారిని చేరుటకు ఆయన మనలను పిలిచాడు.

చిన్న దొనెలు ఇంకను మన చుట్టునే ఉన్నాయి.

అవి నిరీక్షణ కొరకు ఎదురుచూచుచున్నాయి.

అవి సమాధానము కొరకు ఎదురుచూచుచున్నవి.

అవి యేసుక్రీస్తు యొక్క నిజస్థితిని చూచుటకు ఎదురుచూచుచున్నాయి.

మీరు మరియు నేను యేసుక్రీస్తు యొక్క ప్రతిబింబమై యున్నాము, వారు మనలను ఎదుర్కొన్నప్పుడు.

మీ స్వంత దోనెలోనే యేసుక్రీస్తును కలిగియుండుటతో సంతృప్తి చెందకుము కాదు. మీ చుట్టు ఉన్న చిన్న దోనెలు కూడ ఆయన అవసరతను కలిగియున్నాయి.

మన చుట్టు ఉన్న మిలియన్ల ప్రజలకు ఆయన స్వాతంత్ర్యము మోసికొనిపోవుటకు దేవుడు మనలను బలపరచును గాక. నిత్యత్వము వరకు వారిలో అనేకులను మనము ఎన్నటికిని చూడకపోవచ్చును. యేసుక్రీస్తు సన్నిధి లేకుండ చిన్న దోనెలలో ఇంకను ప్రయాణము చేయుచున్న వారి కొరకు నిజమైన స్వాతంత్ర్య సమరయోధులుగా మనము ఉండుటకు దేవుడు మనలను పిలిచాడు.

చిన్న దోనెలను జ్ఞాపకము చేసుకొనుము!!

******************

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకోనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app
State Bank of India 6060

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at
"Egmore RMS Patrika Channel"
on 6th AUGUST , 2026
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**